WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

19-2-2025



## కాంగ్రెస్ పాలనలో బీసీలకు అన్యాయం

- 45 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో బిసి సీయం ఎందుకు లేడు
- రేవంత్ రెడ్డి ప్రతి నిర్ణయం బూమరాంగ్
- బయ్యారం ఉక్కు కేంద్రానిది - రాష్ట్ర ప్రభుత్వమే అడ్డంక
- మోదీ పాలనలో దేశ అభివృద్ధి దిశగా పరుగులు
- రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ని నిలదీస్తాం
- బీజేపీ అభ్యర్థికి ఉపాధ్యాయులు మద్దతు ఇవ్వండి
- బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్

03



02

### ఖమ్మంలో విచ్చలవిడిగా

## అక్రమ సెల్లారు తవ్వకాలు

**11వ డివిజన్ 8వ లైన్‌లో 10 ఫీట్ల వెడల్పుతో నిర్మాణ పనులు**

ఖమ్మం నగరంలో అక్రమంగా సెల్లారు తవ్వకాలు జోరందుకున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి జరిగే ఈ తవ్వకాల వల్ల భవనాలకు ముప్పు పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా 11వ డివిజన్ 8వ లైన్‌లో, జేసీ మాల్ పక్కనే, 10 అడుగుల వెడల్పుతో 15 అడుగుల లోతులో తవ్వకాలు జరుగుతున్నాయి.




## మిర్చి రైతుల ధర్నాతో ఉద్రిక్తత

**మిర్చి రైతుల ధర్నాతో ఖమ్మం మార్కెట్‌లో ఉద్రిక్తత**

- క్వింటాల్ రూ.25వేలకు కొనుగోలు చేయాలి
- మిర్చిని ఆహార పంటగా గుర్తించి మద్దతు ధర ప్రకటించాలి
- ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి
- పంటలు, ఎరువులు, పురుగుమందులపై జీఎస్టీ రద్దు చేయాలి
- సిపిఎం, ఏఐకేఎస్, తెలంగాణ రైతుసంఘం డిమాండ్

07

# ప్రభుత్వ పరిపాలనకు దిశా నిర్దేశం

## అఖండంగా సాగు, త్రాగునీటి సరఫరా

## సీఎం కార్యదర్శి స్పష్టమైన ఆదేశాలు

- విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండకూడదు
- చివరి ఆయకట్టుకు నీరు చేరేలా చర్యలు
- ప్రభుత్వ పాఠశాలల్లో భోజనం నాణ్యతపై కఠినమైన నిఘా
- ఖమ్మం పరిపాలనపై సీఎం కార్యదర్శి సమీక్ష



రాష్ట్ర వ్యాప్తంగా త్రాగునీటి సరఫరా, సాగునీటి వినియోగం, విద్యుత్ సరఫరా, రైతు సంక్షేమ పథకాలు, రేషన్ కార్డుల ధృవీకరణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాలల్లో భోజన నాణ్యత తనిఖీ, కిచెన్ గార్డెన్లు, వాటర్ ఫిల్టర్ల ఏర్పాటుపై సీఎం కార్యదర్శి ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. విద్యార్థులకు సమపాళ్లలో పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యలు ప్రగతిశీలంగా ఉన్నాయని పేర్కొన్నారు.

06

FOLLOW: @ANNTELUGU
19-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# ఖమ్మంలో విచ్చలవిడిగా అక్రమ సెల్లారు తవ్వకాలు

ఖమ్మం నగరంలో అక్రమంగా సెల్లారు తవ్వకాలు జోరందుకున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి జరిగే ఈ తవ్వకాల వల్ల భవనాలకు ముప్పు పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా 11వ డివిజన్ 8వ లైన్‌లో, జేసీ మాల్ పక్కనే, 10 అడుగుల వెడల్పుతో 15 అడుగుల లోతులో తవ్వకాలు జరుగుతున్నాయి. దీనిపై అధికార యంత్రాంగం మౌనం పాటిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. ఖమ్మం – మహా

## అర్ధరాత్రి అక్రమ తవ్వకాలు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం సెల్లార్ల తవ్వకాలకు అనుమతులు అవసరం. కానీ ఖమ్మంలో అధికారుల సమక్షంలోనే రాత్రివేళల్లో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. జేసీ మాల్ పక్కన జరుగుతున్న తవ్వకాలు 10 అడుగుల వెడల్పుతో 15 అడుగుల లోతుగా సాగాయి. ఇలాంటి తవ్వకాలు భవన భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారతాయని వాస్తు నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## టౌన్ ప్లానింగ్ విభాగం నిర్లక్ష్యం

నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం ఇలాంటి అక్రమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారుల ప్రమేయం లేకుండా ఇంత పెద్దఎత్తున తవ్వకాలు జరగడం సాధ్యమా? మామూలుగా ఓ చిన్న నిర్మాణం కోసం అనేక అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితిలో, ఇంత భారీగా తవ్వకాలు ఎవరూ చూడకుండా ఎలా కొనసాగుతున్నాయనేది ప్రశ్నార్థకం.

## కార్పొరేటర్ ప్రమేయంపై సందేహాలు

ఈ అక్రమ తవ్వకాలకు సంబంధించి రాజకీయ ప్రమేయం ఉందనే ప్రచారం జోరుగా సాగు తోంది. తవ్వకాలు కొనసాగుతున్న ప్రాంతం ఆ డివిజన్ కార్పొరేటర్ కనుసైగల్లోనే జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు మౌనం దాల్చడం, ఎలాంటి చర్యలు తీసుకో కపోవడం ఈ ఆరోపణలకు బలం చేకూరు స్తోంది.

## మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు

స్థానికులు ఈ అక్రమ తవ్వకాలను వెంటనే అరికట్టాలని, దీనిపై విచారణ జరిపించాలని మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. నగరంలో ఇలాంటి తవ్వకాలు భవన భద్రతకు ముప్పు కలిగిస్తాయని, భవిష్యత్తులో పెనుప్రమాదాలు జరిగే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు పట్టుబడుతున్నారు.

FOLLOW: @ANNTELUGU
19-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కాంగ్రెస్ పాలనలో బీసీలకు అన్యాయం

## 45 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో బిసి సీయం ఎందుకు లేడు

| రేవంత్ రెడ్డి ప్రతి నిర్ణయం బూమరాంగ్ | బయ్యారం ఉక్కు కేంద్రానిది - రాష్ట్ర ప్రభుత్వమే అడ్డంకి | మోదీ పాలనలో దేశ అభివృద్ధి దిశగా పరుగులు | రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ని నిలదీస్తాం |
|---|---|---|---|

### బీజేపీ అభ్యర్థికి ఉపాధ్యాయులు మద్దతు ఇవ్వండి | బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్

**ఖమ్మం - మహా:** తెలంగాణలో కుల గణన అనివార్యమని, ఇందుకు ప్రభుత్వం సమర్థమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు. ఖమ్మం, నల్లగొండ, వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఖమ్మం చేరుకున్న ఆయన, మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో కుల గణనను తప్పనిసరిగా చేపట్టాలని, అప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. "జనాభా పెరుగుతోందన్నది సత్యం. మరి బీసీ జనాభా ఎలా తగ్గుతుంది? ఇది దుర్మార్గం. కుల గణనను సైంటిఫిక్‌గా జరిపించాలి" అని వ్యాఖ్యానించారు. తమిళనాడులో చట్టబద్ధంగా కమిటీ వేసి కుల గణన చేపట్టారని, బీహార్ రాష్ట్రంలోనూ అదే పద్ధతిలో గణన పూర్తయిందని గుర్తుచేశారు.

- కాంగ్రెస్ బలహీన వర్గాలకు అన్యాయం చేసింది.

1956 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 45 ఏళ్లు పైగా కాంగ్రెస్ పాలించిందని, కానీ ఒక్క బీసీ వ్యక్తిని కూడా ముఖ్యమంత్రి పదవిలోకి ఎందుకు తీసుకురాలేకపోయిందని ఈటెల ప్రశ్నించారు. "రాహుల్ గాంధీ పార్లమెంటులో తెలంగాణ అణగారిన వర్గాలకు నిలయం అని చెబుతారు. మరి బీసీ జనాభా 46% ఉంటే ఎందుకు వారి హక్కులు అటకెక్కాయి? 45 ఏళ్ల పాలనలో ఒక్క బీసీ సీఎం చేసిన చరిత్ర ఉందా?" అని ఘాటుగా ప్రశ్నించారు.

### రేవంత్ రెడ్డి ప్రతి నిర్ణయం ప్రజలకు నష్టమే

సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ప్రజలకు బూమరాంగ్ అవుతోందని, నమ్మకద్రోహం మాత్రమే మిగిలిపోతోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. "2011లో 3.61 కోట్లుగా ఉన్న రాష్ట్ర జనాభా ఇప్పుడు 4 కోట్లకు పైగా ఉందని లెక్కలు చెబుతున్నాయి. మరి, బీసీ జనాభా తగ్గినట్టు అధికారిక లెక్కలు ఎలా వస్తున్నాయి? అసలు ఇది ఎలా సాధ్యం?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

### బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ఉపాధ్యాయులు

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలని, ఆయన విద్యా రంగంలో అనుభవజ్ఞుడని ఈటెల అన్నారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. "కాంగ్రెస్ నామమాత్రమైన పీఆర్సీ ప్రకటించింది. కానీ అమలవ్వలేదు. ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏలు ఇప్పటికీ చెల్లించలేదు. మేము గెలిస్తే టీచర్లకు పూర్తి మద్దతుగా ఉంటాం" అని స్పష్టం చేశారు.

### బయ్యారం ఉక్కు కేంద్రానిది

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అనేక పథకాలు అమలు చేస్తోందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవడం బాధ కలిగించేదని అన్నారు. "బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కేంద్రానికి వ్యతిరేకం కాదు. కేంద్రం ఇందుకు సిద్ధంగా ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యత తప్పించుకుంటోంది. రైతు వేదికలు, రోడ్లు, మురుగునీటి కాలువలు, స్మశాన వాటికల నిర్మాణం, వీటన్నింటికీ నిధులు కేంద్రం ఇస్తోంది. కానీ వాటిని తమ పేరుతో ప్రజలకు తెలుపుతున్నది రాష్ట్రం" అని మండిపడ్డారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### మోదీ పాలనలో దేశ అభివృద్ధి దిశగా పరుగులు

ప్రపంచంలో ఎవరైనా ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో ప్రధాని మోదీ పనిచేస్తున్నారని ఈటెల అన్నారు. "కరోనా సమయం నుండి కోట్లాదిమందికి ఉచితంగా బియ్యం అందించిన దేశం మనది. దేశం అభివృద్ధి చెందుతుంటే, కొందరు పచ్చి రాజకీయాలు చేస్తున్నారు. మోదీ గారు మాట ఇస్తే తప్పకుండా నెరవేర్చుతారు. రామమందిర నిర్మాణం, ఇంటర్??ాషనల్ లెవల్‌లో ఇండియాకు గౌరవం తెచ్చిన చర్యలు అన్నీ మోదీ నేతృత్వంలోనే జరిగాయి" అని స్పష్టం చేశారు.

### రేవంత్ రెడ్డి హామీలతో మోసం

రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు ఏమయ్యాయి? ఉపాధ్యాయులకు ఇచ్చిన మాటలు ఏవయ్యాయి? పీఆర్సీ, డీఏలు ఎక్కడ? సీపీఎస్ విధానంపై ఇప్పటి వరకు ఎటువంటి నిర్ణయం తీసుకున్నారు?" అంటూ ఆయన నిలదీశారు. యూటీఎఫ్ అభ్యర్థిని గెలిపించుకుంటే ఉపాధ్యాయులకు ఉపయోగపడిందా? అని ఈటెల ప్రశ్నించారు. "గతంలో ఓటేసిన టీచర్లు తమ నిర్ణయాన్ని సమీక్షించుకోవాలి. బీజేపీ అధికారంలోకి వస్తే ఉపాధ్యాయుల సమస్య లను తక్షణమే పరిష్కరిస్తాం" అని హామీ ఇచ్చారు.

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం

"హైదరాబాద్ రైల్వే స్టేషన్లను ఆధునికీకరించడానికి కేంద్రం రూ.2,000 కోట్లు మంజూరు చేసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదు. హైడ్రా, మూసీ ప్రక్షాళన, లగచర్ల భూములు - ఏ విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా ముందుకు వెళ్లడం లేదు" అని ఆరోపించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నికల హామీలపై నిలదీస్తామని, ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడతామని స్పష్టం చేశారు.

## విద్యా ఫలితాలు ముందంజలో ఉండాలి

### విద్యార్థులకు నాణ్యతమైన ఆహారం అందించాలి



**కామేపల్లి ఫిబ్రవరి 18( మహా):** ఈ ఏడాది విద్య సంవత్సరంలో కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థులు రాణించాలని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు మంగళవారం మండల పరిధిలోని పాఠశాల సందర్శించి విద్యార్థులతో చర్చించారు అనంతరం విద్యార్థులు తో మాట్లాడుతూ జిల్లాలో పరీక్ష ఉత్తీర్ణత శాతం ప్రథమం గా తెచ్చుకొని ఆదర్శప్రాయంగా నిలవాలని కోరారు అందుకు పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సాధించి అదనపు తరగతులు నిర్వహించాలని కోరారు విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే వారికి మెనూ ప్రకారం నాణ్యత మైనటువంటి ఆహారం అందించాలని సూచించారు సందర్శన కార్యక్రమంలో జి సి డి ఓ తులసి పాఠశాల ప్రత్యేక అధికారి స్వాతి సిబ్బంది జ్యోతి జమున పార్వతి భద్రమ్మ మంగతాయి కవిత తదితరు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో ర్యాలీ సందడి



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 18, మహా:** ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మహారాష్ట్ర నుండి విశాఖపట్నం వరకు ద్విచక్ర వాహన యాత్ర చేపట్టిన శివాజీ వారసులు మరియు శివాజీ సైన్యం మంగళవారం ఉదయం అశ్వారా వుపేటకు చేరుకున్నారు. హిందూ సంఘాల ఆధ్వర్యంలో అశ్వారావుపేట పట్టణంలో సుమారు 100 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. పట్టణ వీధులు దేశభక్తి నినాదాలతో మార్మోగాయి. ర్యాలీకి యువత పెద్ద ఎత్తున హాజరై సందడి చేశారు. ఈ యాత్ర ద్వారా ఛత్రపతి శివాజీ మహారాజు జీవితం, ఆలోచనలు, దేశభక్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## రూ. 23 వేల ఆర్థిక సాయం



**మహా భద్రాచలం:** భద్రాచలం పట్టణం ఆదర్శనగర్ కాలనీకి చెందిన పేద విద్యార్థిని గుండిపూడి ఛార్మిల భద్రాచల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాలలో బైపిసి మొదటి సంవత్సరం చదువుతుంది. బాగా చదువుకోవాలన్న ఆకాంక్ష తపన ఉన్నా కూడా ఆర్థిక పరిస్థితి బాగోలేక చదువు కష్టంగా మారింది. గత కొంతకాలంగా తల్లిదండ్రుల ఆరోగ్యం బాగోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో విద్యార్థి చదువు కష్టంగా మారింది.పేద విద్యార్థి చదువు కోసం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ ప్రముఖ క్రిటికల్ వైద్య నిపుణులు డాక్టర్ అక్కినేని లోకేష్ చేతుల మీదుగా పేద విద్యార్థినికి రు. 23వేలు అందజేసారు . ఈ సందర్భంగా డాక్టర్ అక్కినేని లోకేష్ మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న పేద విద్యార్థినికి నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ నిర్వాహకులు కొప్పుల మురళి, ఎస్ ఎల్ బి టీ పెయింట్స్ యజమానులు సెట్టి వేణు రాజ్, సూర్య తేజ , అబ్దుల్ ఊఫర్ లను అభినందించారు.

## జె డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి భరోసా



**మహా భద్రాచలం:** బూర్గంపాడు లోని బర్ల సుజాత అనే ఒంటరి మహిళ కి జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి భరోసా లో భాగంగా కిరాణా దుకాణం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ షాప్ ని జేడీ ఫౌండేషన్ భద్రాచలం కో. ఆర్డినేటర్ హన్సి, సభ్యులు కడాలి నాగరాజు, యూసుఫ్ మియా, వేమూరి పవన్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా సుజాత జేడీ ఫౌండేషన్ కి, జేడీ లక్ష్మీనారాయణకి కృతజ్ఞతలు తెలిపారు.

04
FOLLOW: @ANNTELUGU
19-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

**మహా భద్రాచలం:** ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి సరోత్తం రెడ్డి ని గెలిపించాలని బీజేపీ తెలంగాణా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చంద్రశేఖర్ కోరారు.మంగళవారం స్థానిక రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజాధర్మ గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పులి సరోత్తం రెడ్డి ఉపాధ్యాయ సమస్యల పట్ల విశాల అవగాహన ఉన్న వ్యక్తని,మాజీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులు అని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో సంవత్సరానికి 12 లక్షల టాక్స్ మినహాయింపు ఇవ్వటం వలన అనేకమంది టీచర్లకు లబ్ధి చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్,రాష్ట్ర నాయకులు గోలి మధుసూదనారెడ్డి,అశోక్ రెడ్డి, నరోత్తమ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి,సీతారాం నాయక్, బెజ్జం శ్రీనివాస్ రెడ్డి, పినపాక ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ ముసుకు శ్రీనివాస్ రెడ్డి,బాలాజీ,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజ ధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్సీ కన్వీనర్ మునిశెట్టి రామ్మోహన్రావు,మహిళా మోర్చా నాయకురాలు ముక్కెర కోటేశ్వరమ్మ,త్రినాధ రావు తదితరులు పాల్గొన్నారు.




## బాధితున్ని పరామర్శించిన ఎంపీ ఈటల

**బోనకల్, ఫిబ్రవరి 18,మహా :** ఇటీవలి కాలంలో బోనకల్ మండల కేంద్రంలో బైకును కారు ఢీ కొట్టిన సందర్భంలో బైక్ పై వెళ్తున్న గుగులోతు వసంత్రావుకు తీవ్ర గాయాలు అయ్యి ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గుగులోతు వసంతరావు ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోతు నాగేశ్వరావు కు సోదరుడు కావడంతో మంగళవారం ఖమ్మం జిల్లాకు వచ్చిన భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుడు, మల్కాజ్గిరి లోక్ సభ సభ్యులు ఈటల రాజేందర్ ఆసుపత్రికి వెళ్లి గుగులోతు నాగేశ్వరరావు అన్నయ్య వసంత రావును పరామర్శించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కొంతమంది నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి ఎదురుగా వస్తున్న వారికి నష్టం జరుగుతుందని, ప్రతి ఒక్కరు రోడ్డు మార్గంలో వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సృజన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ప్రసాద్ తో మాట్లాడి గుగులోతు వసంతరావుకు సంబంధించి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. ఆసుపత్రిలో పలు ఇబ్బందులతో బాధపడుతున్న మరి కొంతమంది రోగులను ఈటెల పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెత్తి శుభాస్ రెడ్డి ,శనంపూడి సేదిరెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా ఇన్చార్జి చడా శ్రీనివాసరెడ్డి ,జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, డాక్టర్ శీలం పాపారావు, సేలిందర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్, ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జ్ అల్లిక అంజయ్య ,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ ,మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, ఛావా కిరణ్ చంద్రశేఖర్ మరియు భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 18 మహా:** దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన వ్యాపార నైపుణ్య శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ టీ.వీ.చలమయ్య సూచించారు. ఆర్పీపీ అండ్ ఎస్.ఆర్.డీ.ఎస్. మరియు దివ్యాంగుల జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన శిక్షణ ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దివ్యాంగులు ఆయా బ్యాకుల వద్ద రుణాలు పొంది స్వయం కృషి తో ముందుకు సాగాలని సూచించారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో నిలబడేందుకు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దివ్యాంగుల కు ఇచ్చే శిక్షణ ను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వాలంభన సాధించాలని సూచించారు. కావునా దివ్యాంగులు ఈ అవకాశం ను వినియోగించుకోవాలని సూచించారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు దోసపాటి శేఖర్ మాట్లాడారు...దివ్యాంగులకు సంఘం తరుపున అవసరమైన వారికి వడ్డీలేని రుణం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు మరియు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.




# మిర్చిబోర్డు ఏర్పాటు చేయాలి

## నాఫెడ్ ద్వారా క్వింటా రూ.25 వేలు చొప్పున మిర్చికొనుగోలుచేయాలి

**బాగం హేమంతరావు** | **ధర తగ్గింపుకు పాలకులదే బాధ్యత** | **రైతు సంఘం, సి.పి.ఐ ఆధ్వర్యంలో మిర్చిమార్కెట్లో ఆందోళన**

**ఖమ్మం - మహా:** పడిపోతున్న మిర్చిధరలను దృష్టిలో ఉంచుకొని తక్షణం మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారుర. గత ఏడాదితో పోల్చినప్పుడు ఈ ఏడాది సగానికి పడిపోయాని, పెట్టుబడులు గత ఏడాదికంటే రెంటింపయ్యాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఆందోళన నిర్వహించారు. మిర్చికొనుగోళ్లను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. మిర్చిమార్కెట్ను ముట్టడించే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. రైతులకు పోలీసులకుమధ్య స్వల్పతోపులాట జరిగింది. పెద్ద సంఖ్యలో రైతులు హాజరుకావడంతో విధిలేక పోలీసులు మార్కెట్లోకి అనుమతించారు. రైతు సంఘం, సి.పి.ఐ నాయకులు రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ యరగర్ల హన్మంతరావు ఆందోళన కారుల దగ్గరకు వచ్చి అధికారులు, వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని ధర పెంపుకు సంబంధించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతుల నుద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ మిర్చిబోర్డు ఏర్పాటుతోనే మిర్చి ధరలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతస్తుతం రోజురోజుకు మిర్చిధర పడిపోతుందని నాఫెడ్ను రంగంలోకి దించి మిర్చిని క్వింటా ఒక్కింటికి రూ.25 చొప్పున కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మిర్చి ధర తగ్గింపుకు సంబంధించి పాలకులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. పెట్టుబడి ఆధారంగా మద్దతు ధరను నిర్ణయించాలని అనేక సంవత్సరాలుగా ఆందోళనలు జరుతున్నప్పటికీ పాలకులు స్పందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా సహాయకార్యదర్శి డండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలాన, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గసభ్యులు శింగునర్సింహారావు, పోటు కళావతి, మిడికంటి చిన్న వెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, జాగర్లమూడి రంజిత్, ఏపూరి రవీంద్రబాబు, మందడపు రాణి రైతు సంఘాల నాయకులు పుచ్చకాయల సుధాకర్, బానోత్ రామ్కోటి, నూనెశశిధర్, బాగం ప్రసాద్, కూచిపుడి రవి, తుల్లూరి ప్రసాద్, ఇటికాల రామకృష్ణ, యడ్లపల్లి శంకరయ్య, పొద్దుటూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





### వ్యవసాయంపై కేంద్రం వివక్ష

కేంద్రప్రభుత్వం వ్యవసాయరంగం పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నదని, రైతుల సంక్షేమాన్ని పూర్తిగా మరచిపోయిందని హేమంతరావు ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని కూడా కార్పోరేట్లకు అప్పగించాలని కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. నూటికి 60శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరకపోతుంటే పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. వ్యవసాయ ఉత్పత్తి ధరలను స్థిరీకరించి సాగుకు గిట్టుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మిర్చి ధర తగ్గింపు విషయంలో వ్యాపారులు, అధికారులు సిండికేట్గా మారుతున్నారని ఆయన తెలిపారు. మిర్చిధర తగ్గింపు పైచర్యలు తీసుకొని పక్షం మార్కెట్లో వ్యాపార లావాదేవీలను స్తంబింప చేస్తామని ఆయన హెచ్చరించారు.

## నీటి ఎద్దడి తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 18 మహా :** రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు,



చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నలిని,జిల్లా విద్యుత్ శాఖ అధికారి జి. మహేందర్ , నీటి పారుదల శాఖ ఈ ఈ రాంప్రసాద్, పౌర సరఫరాల శాఖల అధికారులు త్రినాధ్ బాబు, రుక్మిణి, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
19-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# లంచపు చీకటి లోగిలిలో పట్టుబడ్డ అధికారులు

## రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఇద్దరు అధికారులు

**ఇల్లందు -మహా:** అవినీతి రూపం మారినా, దాని తీరు మాత్రం మారడం లేదు. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ అధికారులు, లంచం కోసమే పరితపిస్తుంటే పాలన న్యాయం ఎక్కడ దొరుకుతుంది? భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంగళవారం చోటుచేసుకున్న ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. మట్టిని తరలించేందుకు లంచం డిమాండ్ చేసిన ఇద్దరు అటవీశాఖ అధికారులు ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.




### లంచం లేకుండా మట్టిని కదలనివ్వని కక్కుర్తిపడిన అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం కొమరారం అటవీశాఖ రేంజ్ అధికారి ఉదయ్ కిరణ్, బీట్ ఆఫీసర్ హిరాలాల్ ఇద్దరూ కలిసి రహదారి పనుల కోసం అటవీ భూమి నుంచి మట్టిని తరలించేందుకు గుత్తేదారును లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొదటగా రూ.20,000 తీసుకుని వదిలిన వీరు, మళ్లీ గ్రావెల్ తరలించేందుకు మరో రూ.50,000 అడిగారు.

### జేసీబీ, ట్రాక్టర్ సీజ్ - లంచం కోసం మరింత ఒత్తిడి

గుత్తేదారు మట్టిని తరలించే ప్రయత్నంలో ఉన్నప్పుడు, అధికారులు విశాఖ సిబ్బందిని పంపించి జేసీబీ, ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. వాటిని విడిపించేందుకు మరో రూ.15,000 లంచం తీసుకున్నట్లు సమాచారం. అయినప్పటికీ, మళ్లీ మట్టిని తీసుకునేందుకు రూ.50,000 డిమాండ్ చేయడం గుత్తేదారును కోపానికి గురిచేసింది.

### ఏసీబీకి ఫిర్యాదు

తనపై నిరంతరం లంచం కోసం ఒత్తిడి చేస్తున్న అధికారుల తీరుతో విసిగిపోయిన గుత్తేదారు, చివరికి ఏసీబీని ఆశ్రయించాడు. అందుకున్న సమాచారం మేరకు ఏసీబీ అధికారులు పకడ్బందీగా పథకం రచించి మంగళవారం భారీ దాడి నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ రమేష్ నేతృత్వంలోని బృందం ఈ ఆపరేషన్‌లో భాగంగా రేంజ్ అధికారి ఉదయ్ కిరణ్, బీట్ ఆఫీసర్ హిరాలాల్‌ను లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

### ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల్లో ఆగ్రహం

ఈ అరెస్టులతో భద్రాద్రి కొత్తగూడెంలో అధికార యంత్రాంగంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వెల్లివిరుస్తోంది. "ప్రభుత్వ ఉద్యోగులు, లంచం తీసుకోవడం వారికే హక్కుగా భావిస్తున్నారా?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అవినీతి పాలనకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఉచిత సౌర విద్యుత్‌ని సద్వినియోగం చేసుకోవాలి

**బోనకల్, ఫిబ్రవరి 18, మహా:** మండల పరిధిలోని రావినూతల గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారులకు సౌర విద్యుత్ వల్ల ప్రయోజనాలు తెలియజేస్తూ బోనకల్ మండలంలోని ప్రతి ఒక్క గ్రామానికి ప్రతి ఒక్క ఇంటికి,వ్యవసాయ మోటార్లకు ఉచిత సౌర విద్యుత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవలని విద్యుత్ మీటర్ ఉన్న ప్రతి ఒక్కరు వ్యవసాయ మోటర్ ఉన్న ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డులు ఫోన్ నెంబరు కరెంట్ బిల్లు వ్యవసాయ మోటార్ బిల్లు వ్యవసాయ భూమి యొక్క సర్వే నెంబరు విద్యుత్ శాఖ వారు వచ్చినప్పుడు వారికి ఇచ్చి సహకరించగలరని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ కుమార్ బోనకల్ విద్యుత్ శాఖ ఏఐ టి మనోహర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ భాగం శేషగిరి రెడ్డి, లైన్స్పెక్టర్ లు జి.నరసింహారెడ్డి,పుట్టా రవి కిరణ్ అక్కిసెట్టి



వెంకటేశ్వర్లు లైన్మెన్లు ఎండి జమీర్ పాషా, కే నాగరాజు, అసిస్టెంట్ లైన్మెన్లు పాత కోటి అర్జున్, పసుపులేటి రమేష్, ముత్తినేని క్రాంతి కుమార్, అనిమల్స్ పోతురాజు తిరుపతిరావు, నంద్రు సురేష్ బాబు, తగరం రమేష్, గ్రామ ప్రజలు వట్టికొండ రామకృష్ణ,కొమ్మినేని ఉపేంద్ర, బోయినపల్లి రామయ్య, ఎస్ కే జానీ, యర్రగానీ నాగేశ్వరరావు, మరిది పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినికిడి పరికరం అందజేత

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 18 మహా:** మండలం లోని బుద్ధారం ప్రాథమిక పాఠశాలలోని బోయిన నందిత అనే విద్యార్థిని వినికిడి లోపం ఉంది. గుర్తించిన విద్యాశాఖాధికారులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు సదరు విద్యార్థిని వినికిడి పరికరం ను సమగ్ర శిక్ష మంజూరు చేయించారు. ఈ పరికరం ను మంగళవారం విద్యార్థికి మండల విద్యాశాఖాధికారి చలపతిరావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు షరీఫ్, భాగ్యలక్ష్మి, జైపాల్, మంగమ్మ, చారీ, సాంబశివరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## రెవిన్యూ, వ్యవసాయ, ఆరోగ్య శాఖల సంయుక్త విచారణ

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 18 మహా:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అప్పలనరసింహాపురం లో ఫ్యాక్టరీల వలన నష్టపోతున్నామని స్థానిక బాధిత రైతులు ఫిర్యాదు చేయగా...కలెక్టర్ స్పందించి విచారణ కు ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం విచారణ చేపట్టారు. గ్రామంలో కెమికల్, ఐరన్ ఓర్ ఫ్యాక్టరీ వలన పరిసర ప్రాంతాలలో ఉన్న వ్యవసాయ పంటలు దెబ్బతింటున్నాయని బాధితులు ఆరోపించారు. వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంయుక్తంగా మంగళవారం క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. ఫ్యాక్టరీ పరిధిలోని వివిధ రకాల పంటలను పరిశీలించారు. దుమ్ము, దూళితో కలిగిన పంటలను పరిశీలించారు. వైద్యశాఖ అధికారులు గ్రామంలో, వ్యవసాయ బావుల వద్ద నీటిని సేకరించారు. నీటిలో కలుషితం అవుతున్నాయా లేదా అనే వాటిని తెలుచుకునేందుకు ల్యాబ్ కు పంపించారు. అనంతరం గ్రామంలో రైతులు, గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె. మాణిక్యరావు మండల వ్యవసాయాధికారి యం.రాధ, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలనీ పరిశీలించిన అధికారులు

**బోనకల్, ఫిబ్రవరి 18, మహా:** రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ కేంద్రం 100 ను మంగళవారం నాడు పరిశీలించారు.నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని శాసనమండలి ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలలో ఉన్న మౌలిక వసతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.విద్యుత్ సరఫరా,ర్యాంప్, టాయిలెట్స్ తదితర వసతులను కల్పించాలన్నారు. ఇలాంటి అవాతరాలు లేకుండా ఎన్నికలను సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ను ఆదేశించారు.ఓటర్ల సంఖ్య ఆధారంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.అనంతరం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లక్ష్మణ్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## పిహెచ్సిని సందర్శించిన రాష్ట్ర వైద్య అడిషనల్ డైరెక్టర్ శశిశ్రీ

**ముదిగొండ ఫిబ్రవరి 18 మహా :** మండల కేంద్రమైన ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని(పిహెచ్సి) హైదరాబాద్ కోటి మెడికల్,హెల్త్ అడిషనల్ డైరెక్టర్(అడ్మిన్ )అఫ్ పబ్లిక్ హెల్త్,టాస్క్ ఫోర్స్ ఖమ్మం జిల్లా టీం లీడర్ కె శశిశ్రీ,డాక్టర్ ఎం విజయ్ కుమార్,అసోసియేట్ ప్రొఫెసర్ (టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు)తిరుపతి,డ్రగ్ ఇన్స్పెక్టర్ (క్వాత్బుల్లాపూర్,టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు) డిపిఓ దుర్గ,ఫార్మసిస్ట్ మోహన్,హెచ్వి ఖాదర్ బి మంగళవారం సందర్శించారు.ఈసందర్భంగా పిహెచ్సిలో జరుగుతున్నా ప్రసవలు,ల్యాబ్,పార్మసీ, వాక్సిన్ గదులను పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు.వైద్యాధికారి అంకం అరుణాదేవితో వారు మాట్లాడి పిహెచ్సి ఓపి వివరాలను అడిగి తెలుసుకొని పలు సలహా,సూచనలు ఇచ్చి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో వైద్యాధికారి అంకం అరుణదేవి,ల్యాబ్ టెక్నీషియన్,రెడ్డిబోయిన రామారావు,పిహెచ్ఎన్ జీఏ రాణి,హెల్త్ సూపర్వైజర్స్ లత,పద్మావతి స్టాఫ్ నర్స్ కుమారి,ఫార్మసిస్ట్ సత్యవతి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



06
FOLLOW: @ANNTELUGU
19-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# 11వేలు రికవరీ చేసిన అధికారులు



**ముదిగొండ ఫిబ్రవరి 18 మహా :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) పనులపై మంగళవారం ముదిగొండ స్త్రీశక్తి భవనంలో నిర్వహించిన సామాజిక ప్రజావేదిక తూతుమంత్రంగా కొనసాగింది. అధికారులు హడావుడి తప్ప ప్రజా వేదిక లక్ష్యం పక్కదారి పట్టింది. 25 గ్రామపంచాయతీలలో 2023 ఏప్రిల్ నుండి 2024 మార్చి వరకు 3 కోట్ల 85 లక్షల ఈజీఎస్ పనులు జరగగా సామాజిక తనిఖీ నిర్వహించి కేవలం రూ 11వేలు అధికారులు దిద్దుబాటు చర్యలంటూ రికవరీ చూపించటం గమనార్హం. ఈప్రజావేదికలో డిఆర్డిఎ అదనపు పీడీ చు%శీ%చు శ్రీనివాసరావు,ఏపీడి శ్రీదేవి, ఆడిట్ అధికారి పవన్,ఏపీఓ అడపాల రంగనాయకమ్మ,అంబుడ్సమాన్,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 18 మహా :** పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకాలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని అంబేద్కర్ భవన్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ మరియు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. కేవలం పదవ తరగతి మాత్రమే ప్రామాణికంగా తీసుకోరాదని, పదవ తరగతి అనేది ఒక మెట్టు మాత్రమే పదవ తరగతి తర్వాత అనేక కోర్సులు చేయాలని అన్నారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే లక్ష్యాలను సాధించుకోవచ్చని అన్నారు. తాను కూడా విద్యార్థి దశలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని,పదవ తరగతి చదువుకునేటప్పుడు ఒక మంచి ఇంజనీర్ అవుదామని అనుకున్నాను, తర్వాత నా లక్ష్యాలను మార్చుకొని పట్టుదలతో చదివి ఐఏఎస్ సాధించానని తన అనుభవాన్ని విద్యార్థులతో కలెక్టర్ పంచుకున్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు మరియు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ హవర్స్, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను నియమించి నిపుణులతో ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్షలకు కొన్ని రోజులే సమయం ఉన్నందున సమయాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు టీవీ, ఫోన్, సోషల్ మీడియా లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులు పై ప్రత్యేక దృష్టి సాధించాలని, హాస్టల్లో విద్యార్థులను హాస్టల్ వార్డెన్లు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శిక్షణ అందించాలని అన్నారు. అనంతరం విద్యాశాఖ రిసోర్స్ పర్సన్ లు సైదులు, నాగరాజు శేఖర్, నాగరాజు, విజయ భాస్కర్, శ్యాం చందర్ రావు లు విద్యార్థులకు శిక్షణ తరగతుల్లో వివిధ సబ్జెక్టుల్లో మెలకువలు నేర్పారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని అనసూర్య, ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు హనుమంతరావు, సునీత, హెచ్ డబ్ల్యు ఓ లు గజ్వేల్ శ్రీనివాస్, పద్మావతి, శశిరేఖ, కౌసల్య,రామ నరసయ్య, స్వప్న, కార్యాలయ సిబ్బంది నరసింహారావు, పార్వతి శశికళ, హేమంత్ మరియు సాయి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థ విఫలం

## అశ్వారావుపేట ప్రజల ఆరోగ్యాలపై ముప్పు

**అశ్వారావుపేట, ఫిబ్రవరి 18, మహా:** అశ్వారావుపేట వ్యాప్తంగా సెంటర్ లైటింగ్ పనులు, రోడ్డు విస్తరణతో పాటు డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టారు. ఈ క్రమంలో జంగారెడ్డిగూడెం రోడ్డులో నిర్మించిన నూతన డ్రెయినేజీలు అక్కడి ప్రజల పాలిట నరక కూపంగా మారాయి. ఇళ్లలో వాడిన మురుగు నీరు ఈ డ్రెయినేజీల్లో చేరి, వెళ్ళటానికి మార్గం లేక నిల్వపడి దుర్గంధం వెదజల్లుతుండటం స్థానికుల ఆరోగ్యాలను సంకటంలో నెట్టుతోంది.

### సత్వర చర్యలు కోరుతూ...

ఈ సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని డ్రెయినేజీ వ్యవస్థను పునరుద్ధరించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.



### పరిపాలనా విఫలం - ప్రజల ఆవేదన

డ్రెయినేజీ నిర్మాణంలో మురుగునీరు ప్రవహించే మార్గాన్ని నిర్దేశించకపోవడం వల్ల డ్రెయినేజీలు నిండిపోయి చుట్టుపక్కల దోమల విజృంభణకు దారి తీసాయి. దుర్గంధం భరించలేని పరిస్థితిలో పసిపిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారు. గ్రామస్థులు దీని పై సంబంధిత అధికారులను పలుమార్లు కోరినా, సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికుల ఆవేదనకు కారణమైంది.

# ప్రభుత్వ పరిపాలనకు నూతన దిశా నిర్దేశం



### ముందస్తు అవగాహన కల్పించాలి

**ఖరీఫ్, రబీ సీజన్లలో సాగునీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని, ప్రస్తుత నీటి నిల్వలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం కార్యదర్శి స్పష్టం చేశారు. రాబోయే మూడు వారాల పాటు అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని అందించి పంటలు కాపాడేందుకు కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మిషన్ భగీరథ, పట్టణాల్లో అమృత్ క్రింద చేపట్టిన త్రాగునీటి పథకాలు, ఇతర త్రాగునీటి పథకాలు నిరంతరాయంగా కొనసాగాలన్నారు. త్రాగునీటి సరఫరా వ్యవస్థ లోపలేని విధంగా చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద నీటి నిల్వలు అందుబాటులో ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.**

**ఖమ్మం, ఫిబ్రవరి 18, మహా:** రాష్ట్ర వ్యాప్తంగా త్రాగునీటి సరఫరా, సాగునీటి వినియోగం, విద్యుత్ సరఫరా, రైతు సంక్షేమ పథకాలు, రేషన్ కార్డుల ధృవీకరణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాలల్లో భోజన నాణ్యత తనిఖీ, కిచెన్ గార్డెన్లు, వాటర్ ఫిల్టర్ల ఏర్పాటుపై సీఎం కార్యదర్శి ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. విద్యార్థులకు సమపాళ్లలో పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యలు ప్రగతిశీలంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ తదితరులు హాజరై వివిధ అంశాలపై వివరాలను సమర్పించారు. ప్రస్తుతం విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో వ్యవసాయ, గృహ, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సీఎస్ ఆదేశించారు. గతేడాది మార్చిలో నమోదైన గరిష్ఠ విద్యుత్ డిమాండ్ ఈసారి ఫిబ్రవరిలోనే నమోదవుతుందని, దీనికి అనుగుణంగా విద్యుత్ కొనుగోలు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్‌ల మౌలిక సదుపాయాల విస్తరణను వేగవంతం చేయాలని సూచించారు. సబ్‌స్టేషన్‌ల పనితీరు, ఫీడర్ల నిర్వహణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో విద్యుత్ అంతరాయంతో ఏర్పడిన సమస్యలు ఈసారి ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.రైతులకు మద్దతుగా ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకాన్ని అర్హులందరికీ పకడ్బందీగా అమలు చేయాలని సీఎస్ స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో రైతు భరోసా సంబంధిత ఫిర్యాదులను పరిష్కరించేందుకు మండల వ్యవసాయ అధికారుల పరిధిలో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భూమి రికార్డుల్లో వ్యవసాయేతర భూమిగా నమోదైన సాగు భూముల సవరణకు ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా వీలుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు పంట గోదాములను సక్రమంగా వినియోగించుకోవాలని, అవసరమైన చోట కొత్త గోదాముల నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షలో పాల్గొన్న విద్యుత్, నీటిపారుదల, పౌర సరఫరాల, వ్యవసాయ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన అంశాలను వివరించారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు పకడ్బందీగా అమలయ్యేలా అన్ని జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో పనిచేయాలని సీఎం కార్యదర్శి సూచించారు.




# మిర్చి రైతుల ధర్నాతో ఉద్రిక్తత

**ఖమ్మం, ఫిబ్రవరి 18, మహా:** మిర్చి రైతుల సంక్షోభంపై సిపిఎం, ఏఐకేఎస్, తెలంగాణ రైతుసంఘం ఖమ్మం మార్కెట్‌లో మహాధర్నా నిర్వహించాయి. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఎదుట భారీగా రైతులు ఎర్ర జెండాలతో గర్జించారు. క్వింటాల్ మిర్చికి రూ.25వేలు మద్దతు ధర ఇవ్వాలని, మిర్చిని ఆహారపంటగా గుర్తించాలని నేతలు డిమాండ్ చేశారు.

## మిర్చి రైతుల ఆవేదన

ఖమ్మం మార్కెట్‌లో మంగళవారం ఉదయం నుంచే వామపక్షాల ఆధ్వర్యంలో రైతులు పెద్ద ఎత్తున గుమిగూడారు. తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఎకరాల్లో మిర్చి సాగవుతుండగా, ఖమ్మం జిల్లాలో 1.25 లక్షల ఎకరాల్లో సాగవుతోంది. అయినా ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మిర్చి ధర కుప్పకూలింది

2023లో ఖమ్మం మార్కెట్‌లో క్వింటాల్ మిర్చి రూ.25,500 పలికింది. కానీ ప్రస్తుతం రూ.11,000-13,000కే క్షీణించింది. ఈ తీవ్ర దెబ్బ వల్ల ఇప్పటికే 447 మంది రైతులు ప్రాణాలు తీసుకున్నారని, వారిలో నలుగురు ఖమ్మం జిల్లా రైతులే ఉన్నారని వామపక్ష నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.

## మిర్చి బోర్డు ఏర్పాటు

మిర్చి ధరల స్థిరీకరణ కోసం ఖమ్మంలో ప్రత్యేక మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని, మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా రూ.25వేల మద్దతు ధరతో కొనుగోలు చేపట్టాలని పోతినేని డిమాండ్ చేశారు. "కారం లేకుండా కూర తినే పరిస్థితి ఉందా?" అంటూ ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## రైతులకు నష్టమే!

మిర్చి రైతులు ప్రతి ఎకరానికి రూ.50,000 వరకు పురుగుమందులపై ఖర్చు చేస్తున్నారని, కానీ 18% జీఎస్టీ వల్ల రూ.9,000 వరకు అదనపు భారం పడుతోందని నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. పంటలు, ఎరువులు, పురుగుమందులపై జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం

"ప్రధాని మోడీకి వ్యవసాయ రంగం గురించి పట్టదు... రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులుండి ఏమి ఉపయోగం?" అంటూ పోతినేని, నున్నా నాగేశ్వరరావు తీవ్ర విమర్శలు చేశారు.




## తెలంగాణ రైతుసంఘం హెచ్చరిక

"ఇప్పటికే మిర్చి ధరలపై రెండుసార్లు ఆందోళనలు చేశాం... రైతులు మరణిస్తున్నారు... ఇంకా ప్రభుత్వం స్పందించకపోతే మంత్రుల ఇళ్లను, క్యాంప్ కార్యాలయాలను ముట్టడిస్తాం" అని నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు.

## ఉద్యమానికి విశేష మద్దతు

ఈ మహాధర్నాలో తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, నాయకులు భూక్యా వీరభద్రం, వై.విక్రమ్, కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావ్, తాతా భాస్కర్‌రావు, పొన్నం వెంకటేశ్వరరావు, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక విధానాలతో లాభదాయకమైన సాగు

## రైతుల వద్ద నుంచి నేరుగా డ్రాగన్ ఫ్రూట్ కొనుగోలు

**సోలార్ ప్యానల్ పంపుల ఏర్పాటుకు ప్రణాళిక** | **ట్రాన్స్‌ఫార్మం మరమ్మత్తులు వేగవంతం** | **ఉపాధి హామీ ద్వారా రైతుల పొలాల్లో నీటి గుంటలు - కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం - మహా:** రైతుల అభివృద్ధికి, వ్యవసాయ రంగంలో సుస్థిరతకు ఆధునిక పద్ధతులు తప్పనిసరి. వ్యవసాయ మార్కెట్ లింకేజీల ద్వారా పంటల అమ్మకాల కోసం మధ్యవర్తులను తొలగించి, నేరుగా రైతులకు లాభాలను అందించాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సింగరేణి మండలం చీమలపాడులో రైతులతో సమావేశమై వారి సమస్యలు స్వయంగా తెలుసుకున్నారు. సాగునీటి వసతి, విద్యుత్ సరఫరా, మట్టి పరీక్షలు, ఉపాధి హామీ పనుల అమలు తదితర అంశాలపై అధికారులకు తగిన సూచనలు చేశారు.



### ఆధునిక వ్యవసాయ విధానాలతో లాభదాయకమైన సాగు

సింగరేణి మండలం చీమలపాడులో పర్యటించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఆధునిక వ్యవసాయ విధానాలను పాటిస్తూ లాభసాటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఆయిల్ పామ్, డ్రాగన్ ఫ్రూట్ వంటి అధిక ఆదాయాన్నిచ్చే పంటల సాగుపై అవగాహన పెంచాలన్నారు. ఆయిల్ పామ్ సాగులో మొదటి మూడు సంవత్సరాల్లో అంతర పంటల ద్వారా ఆదాయం పొందొచ్చని, నాలుగో సంవత్సరం నుంచి ప్రతి ఏటా లక్షకు తగ్గకుండా లాభాలు వచ్చే అవకాశం ఉందని వివరించారు.

### రైతుల వద్ద నుంచి నేరుగా డ్రాగన్ ఫ్రూట్ కొనుగోలు - మార్కెట్ లింకేజీల ఏర్పాటు

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలంటే నేరుగా మార్కెట్‌కు లింక్ చేయడం అత్యవసరమని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేకంగా డ్రాగన్ ఫ్రూట్ అమ్మకాల గురించి మాట్లాడుతూ, రైతుల వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మోర్, డి మార్ట్ వంటి ప్రముఖ షాపులతో చర్చలు జరిపి, ఎక్కువగా పండే గ్రామాలకు నేరుగా రిటైల్ సంస్థల ప్రతినిధులను పంపాలని సూచించారు. రైతులు మధ్యవర్తుల ప్రభావం లేకుండా ఎక్కువ ఆదాయం పొందేలా వ్యవస్థను రూపుదిద్దాలని స్పష్టం చేశారు.

### సోలార్ ప్యానల్ పంపుల ఏర్పాటుకు ప్రణాళిక

గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సమస్యను దృష్టిలో పెట్టుకుని, పొలాల వద్ద సోలార్ ప్యానల్ పంపుల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అటవీ భూభాగాలకు సమీపంలో విద్యుత్ లైన్లు వేయడం సవాలుగా మారిన నేపథ్యంలో, సోలార్ ఎనర్జీ ద్వారా సాగునీటిని అందించేందుకు రైతులకు ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. ఆసక్తి కలిగిన ప్రతి రైతుకు దశల వారీగా సోలార్ పంప్ సెట్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, సింగరేణి తహసిల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్, విద్యుత్ శాఖ ఏడి ఆనంద్, ఉద్యానవన శాఖ అధికారి వేణు, పంచాయతీ కార్యదర్శి కె. రామకృష్ణ, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

### ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు వేగవంతం

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించేందుకు ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తులు వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రైతుల పొలాల్లో పంట నీరందించేందుకు విద్యుత్ నిలకడగా ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్న కారణంగా పంటలు ఎండిపోకుండా ప్రాధాన్యతనిచ్చి మరమ్మత్తులు చేపట్టాలని స్పష్టం చేశారు.

### సాగునీటి వసతికి ఊతం...

ఉపాధి హామీ పనుల్లో రైతుల పొలాల్లో నీటి గుంటలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన రైతులు ముందుకు వస్తే, వారి పొలాల్లో ఉపాధి హామీ నిధులను వినియోగించి నీటి గుంటల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ సభల్లో తీర్మానాలు తీసుకుని పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

### గ్రామ అభివృద్ధికి అధికారులతో సమీక్ష

ఈ సందర్భంగా గ్రామంలోని ఇతర సమస్యలపైనా కలెక్టర్ సమీక్షించారు. అటవీ నిబంధనలకు లోబడి మట్టి రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ నిధులను వినియోగించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హుల కు న్యాయం జరిగేలా చర్యలు తీసు కుం టామని హామీ ఇచ్చారు. చెరువుల నీటిని పొలాలకు వినియోగించేలా చెక్ డ్యామ్ నిర్మాణ అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు.

## రంజాన్ మాసానికి స్వాగతం



**సత్తుపల్లి, ఫిబ్రవరి 18: మహా:** పవిత్ర రంజాన్ రాక సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం సత్తుపల్లి ఆధ్వర్యంలో మంగళవారం నాడు స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో "ఇస్తేఖ్ బాల్– ఏ – రంజాన్," "రంజాన్ మాసానికి స్వాగతం " అన్న అంశంపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం సత్తుపల్లి అధ్యక్షురాలు దౌల తున్నిస బేగం మాట్లాడుతూ మంచిని మానవత్వాన్ని పెంచి, సమాజం లో శాంతి సామరస్యాని పెంచే రంజాన్ మాసానికి స్వాగతం మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని, పుట్టిన ప్రతి జీవికి మరణం తథ్యం అని, ఈ చావు పుట్టుకల నడుమ జీవిత మర్మాన్ని వివరించి సరిఅయిన ఋజుమార్గం చూపే ఖుర్ ఆన్ అవతరణ రంజాన్ మాసం లో జరిగింది అని అన్నారు. వారితోపాటుగా షేక్ అబ్దుల్ బాసిత్ కొత్తగూడెం వారు మాట్లాడుతూ , సకల చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, ఖుర్ ఆన్ చూపిన మార్గంలో నడిచి మరణానంతరం శాశ్వత స్వర్గం పొందేందుకు ఉపవాసాలు ప్రతి ఒక్క ముస్లింకి తప్పని సరి చేయబడ్డాయి అని అన్నారు. ఉపవాసం ఉండటం ద్వారా ఆకలి విలువ ఏమిటో ఆచరణతో తెలుసుకుని పేదవారిని ఆదుకునే గుణం అలవడుతుంది అని అన్నారు.
ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ముస్లింలను కొంతమంది ఉగ్రవాదుల్లాగా చిత్రీకరింస్తునారు అది వారికి సబబు కాదని ముస్లిం అంటేనే శాంతిని నెలకొల్పే వారు అని అన్నారు . రంజాన్ మాసంలో ఉపవాసం ఉండి పెదలకు దాన ధర్మాలు చేసే గొప్ప సాంప్రదాయం చూస్తే నా మనసుకు ఎంతో ఆనందంగా ఉంటుందని అని ముస్లిం మహిళలందరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అస్మా అంజుమ్ సాహెబ్ జె ఐ హెచ్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు , ఫౌజియ బేగం ,రీనా ఇంకా మోతి సాహెబా, పర్వీన్ సాహెబా తదితరులు పాల్గొన్నారు.

## మీ పిల్లవాడికి వేరే స్కూలు చూచుకొండి

### కారేపల్లిలోని ప్రయివేటు స్కూల్ నిర్వాహకం

**కారేపల్లి, మహా:** నర్సరి నుండి 9వ తరగతి వరకు చదువు చెప్పిన పాఠశాలకు 10 తరగతిలో ఆ విద్యార్థులు పనికిరారట. మీ పిల్లల రెస్పాన్స్ సరిగా లేదు. స్కూల్ పెద్దల పట్ల సరైన వినయం చూపటం లేదు కాబట్టి మీ పిల్లలను వేరే పాఠశాలకు మార్చుకోండి అంటూ పిల్లల తల్లిదండ్రులనుద్దేశించి ప్రయివేటు పాఠశాల ప్రతినిధి పిల్లల డైరీలలో రాసి పిల్లలను, వారి తల్లిదండ్రులను మానసిక ఆవేదనకు గురిచేస్తున్న ఘటన వెలికివచ్చింది. క్రమశిక్షణ, నాణ్యమైన విద్యకు చిరునామా అంటూ ప్రచారం చేసుకుంటున్న కారేపల్లి లోని నిర్మల్ స్కూల్‌లో నలమాద వెంకట్‌రాహుల్ నర్సరీ నుండి చదువుతున్నాడు. ప్రస్తుతం 9వ తరగతి చదువుతుండగా రాహుల్ డైరీలో మంగళవారం పాఠశాల ప్రతినిధి మీ బాబుకు పాఠశాల పట్ల గౌరవం లేదని వచ్చే ఏడాది పదోతరగతికి వేరే పాఠశాల చూచుకోవాలంటూ రాసింది. దీనిపై ఆ విద్యార్థి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పిల్లవాడు ఆ తరగతిలో మంచి మార్కులు వస్తున్నాయని, అయినా పాఠశాల సీనియర్ సిస్టర్ రాహుల్‌ను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. నర్సరీ నుండి విద్యాబుద్ధులు చెప్పిన ఆదే పాఠశాలకు పదోతరగతిలో తమ పిల్లవాడులో లోపాలు ఉన్నాయంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తమ పిల్లవాడిని,తమను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న స్కూల్ యాజమాన్యంపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేయనున్నట్లు విద్యార్థి తండ్రి రమేష్ తెలిపారు.

